క్లుప్తంగా

రేపు పరీక్షలు

కొత్తగూడెంఅర్బన్: సింగరేణి సేవా సమితిలో 2024 – 25 సంవత్సరంలో వృత్తి శిక్షణ పొందిన మహిళలకు ఈ నెల 17వ తేదీన కొత్తగూడెం సింగరేణి పాఠశాలలో పరీక్షలు జరగనున్నాయని జీఎం (పర్సనల్) వెల్ఫేర్ సీఎస్ఆర్ జీవీ కిరణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2024 – 25 సంవత్సరంలో ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్, టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్ తదితర వృత్తి శిక్షణ పూర్తిచేసిన మహిళలు ఈ నెల 17వ తేదీన బుధవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో జరిగే పరీక్షలకు ఆధార్ కార్డ్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకొని రావాలని సూచించారు.

వసతులు కల్పించాలి



పీఓకు సమస్య వివరిస్తున్న వజ్జ సురేశ్

ఇల్లెందురూరల్: మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మండలంలోని సీఎస్పీబస్తీ గ్రామపంచాయతీ గుడిసెవాసులు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఐటీడీఏ పీఓకు వినతిపత్రం అందజేశారు. వజ్జ సురేశ్, కొడెం బోస్, కుంజా శ్రీను, తాటి కుమారి, కుంజా మహేశ్వరి, సంతోష్, పెనక ప్రశాంత్, సూర్నపాక లత, పాయం నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

ఇల్లెందు/ఇల్లెందురూరల్: ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలోని జమ్మాజియం హాల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి మహిళల ఖేల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఇల్లెందు గిరిజన బాలికల గురుకుల జూనియర్ కళాశాల (సుదిమళ్ల) విద్యార్థినులు ప్రతిభ చూపారు. వారిని సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పమ్మ, వైస్ ప్రిన్సిపాల్ ఇందిర ప్రియదర్శిని, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ లోహిత సత్కరించారు.

ఆదివాసీలను చైతన్యపర్చాలి



మాట్లాడుతున్న సొందే వీరయ్య

పాల్వంచరూరల్: వలసవాదుల కారణంగా నష్టపోతున్న పరిస్థితులను ఆదివాసీగూడాల్లో వివరించి వారిని జాగృతం చేయాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షుడు సొందే వీరయ్య అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి పంచాయతీలోని కొమరంభీమ్ భవన్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతరించి పోతున్న ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు, చట్టాలు, జీఓలు, ఆదివాసీ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నాయన్నారు. సోయం సత్యనారాయణ, అరెం ప్రశాంత్, పద్దం నాగరాజు, పూనెం నాగేశ్వరరావు, వర్స నారాయణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్డ రవికుమార్, సహాయ కార్యదర్శి కె.సత్య, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేశ్ మాట్లాడారు. కళావతి, జిల్లా గౌరవాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, శైలజ, రత్నకుమారి, భాను, రమ్య, చుక్కమ్మ, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందులో..

ఇల్లెందు: అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారం కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. దేవేంద్ర, ఫాతిమా, రాంబాయి, మరియా, కుమార్తి దీప్తి, పద్మ, పార్వతి, సుభద్ర, సంధ్యా, దయావతి, రమకుమారి, అలివేలు పాల్గొన్నారు.

బహిష్కరణ సరికాదు..

కొత్తగూడెంఅర్బన్: సింగరేణి గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) ఇటీవల బహిష్కరించిన స్ట్రక్చర్ మీటింగ్‌పై ఐఎన్‌టీయూసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని ఐఎన్‌టీయూసీ భవన్‌లో జరిగిన సమావేశంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఎదురుచూస్తున్న వేళ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ చిన్న చిన్న అపార్థాలతో మీటింగ్‌లను బహిష్కరించడం సరికాదన్నారు.

జీఎంకు వినతి

సింగరేణి(కొత్తగూడెం): 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో లాభాల్లో వాటా 35 శాతం చెల్లించాలని సోమవారం ఏరియా జీఎం శాలేంరాజుకు సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా బ్రాంచ్ సెక్రటరీ విజయగిరి శ్రీనివాస్ మాట్లాడారు.

ఆటలకు అనువుగా లేక..

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు..

- అక్కరకు రాకుండా పోతున్న క్రీడాసామగ్రి
- పిచ్చి మొక్కలు పెరిగి, చెత్తాచెదారం పేరుకుపోయి అధ్వానంగా మైదానాలు
- జిల్లా కేంద్రంలో క్రీడా ప్రాంగణాల నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం



రామవరం ఎస్సీబీనగర్‌లో క్రీడా సామగ్రి లేని క్రీడా ప్రాంగణం

కొత్తగూడెంటౌన్: స్థానికంగా ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా ప్రాంగణాలు అంటూ ప్రచారాల ఆర్భాటం చేసిన పాలకులు ఆచరణలో మాత్రం తూతూమంత్రంగా ఏర్పాటు చేశారు. పేరుకు క్రీడా ప్రాంగణాలు కానీ, ఆటలకు, వ్యాయామాలకు ఏమాత్రం వీలుకాని విధంగా చెత్తాచెదారం, పిచ్చి మొక్కలతో నిండి ఎందుకూ పనికిరాకుండాపోతున్నాయి. లక్షల రూపాయలను వెచ్చించినప్పటికీ వాటిని సంరక్షించడంలో మాత్రం అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. చిన్నారులు ఆటలు ఆడుకునేందుకు, పెద్దలు వ్యాయామం చేసుకోవడానికి ఆయా బస్తీల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో అన్నీ నిరుపయోగంగా మారుతున్నాయి. అక్కడి క్రీడా సామగ్రి అంతా మూలనపడి పనికిరాకుండా పోతోంది.

పది చోట్ల ఏర్పాటు..

మున్సిపాలిటీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, చిన్నారులు ఆడుకునేందుకు, పెద్దలు వ్యాయామం చేసుకునేందుకు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. కొత్తగూడెం, కూలీలైన్, రామవరం, పంజాబ్‌గడ్డబస్తీ, చిట్టి రామవరం, నాగయ్యగడ్డబస్తీ, రైటర్‌బస్తీ, హెడ్ ఆఫీస్ ఏరియా, పాత కొత్తగూడెంతో పాటు పలు ఏరియాల్లో 10 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. రూ.లక్ష వెచ్చించి అవసరమైన సామగ్రిని సైతం ఏర్పాటు చేశారు. కొంతకాలంగా క్రీడా ప్రాంగణాలను అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు పెరిగి, చెత్తాచెదారం పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. మరికొన్ని క్రీడా ప్రాంగణాల్లో వ్యాయామం కోసం, చిన్నారుల ఆటల కోసం ఏర్పాటు చేసిన క్రీడా సామగ్రి తుప్పు పట్టిపోయింది. మరికొన్ని చోట్ల క్రీడా ప్రాంగణం బోర్డులు మాత్రమే ఉన్నాయి. దీంతో స్థానికులు, క్రీడాకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాల నిర్వహణ చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాతను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

పట్టించుకోవడం లేదు..



మా 12వ వార్డులోని ఎస్సీబీనగర్ కాలనీలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారు. ఇక్కడ బోర్డు తప్ప సామగ్రిని సమకూర్చలేదు. క్రీడాకారులు, చిన్నారులకు వ్యాయామం చేసుకునేందుకు ఉపయోగపడుతుందని అనుకున్నాం. కానీ, దీనిని ఎవరూ పట్టించుకోవడం లేదు. నిర్వహణ సక్రమంగా ఉండాలి.

–మెల్లం పురుషోత్తం, రామవరం

సామగ్రి తుప్పు పట్టిపోయింది..



క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, చిన్నారుల ఆట పాటల కోసం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లోని సామగ్రి అంతా తుప్పు పట్టి ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయి. క్రీడా మైదానంలో చెత్తాచెదారం పేరుకుపోయి, పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా తయారయ్యాయి.

–ఎస్‌కే అక్బర్, నాగయ్యగడ్డబస్తీ

మైదానాలను బాగు చేయించాలి



అట్టహాసంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు ఎవరూ పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మిగిలాయి. సామగ్రి అంతా తుప్పు పట్టిపోతోంది. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. క్రీడా మైదానాలను ఇప్పటికైనా అధికారులు బాగు చేయించాలి.

–నిమ్మల శ్రీను, నాగయ్యగడ్డబస్తీ

ఇంజనీర్లతో దేశ ప్రగతి..



పాల్వంచ: కేటీపీఎస్ 5, 6వ దశల్లో..



చుంచుపల్లి: పీఆర్ కార్యాలయంలో..



పాల్వంచరూరల్: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పవుపులేటి శంకర్, పక్కన అధ్యాపకులు



ఇల్లెందు: విశ్వేశ్వరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జీఎం వీసం కృష్ణయ్య

ఇంజనీర్లు దేశ ప్రగతికి కారకులని పలువురు వక్తలు పేర్కొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. అనేక డ్యాంల నిర్మాణంలో ఆయన పాత్ర కీలకమని, సమాజాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.

పాల్వంచలో..

పాల్వంచ: కేటీపీఎస్ 5, 6, 7 దశల కర్మాగారాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో చీఫ్ ఇంజనీర్లు ఎం.ప్రభాకర్‌రావు, శ్రీనివాసబాబు, బ్రాంచ్ కార్యదర్శులు యాస్మిన్, ఉమామహేశ్వరరావు, జయభాస్కర్, శ్రీనివాసరావు, యాదగిరి, దివాకర్, మధుసూదన్, భాస్కర్, శ్రావణ్, రఘువీర్, యాకూబ్, శ్రీకాంత్, అరుణ్‌కుమార్, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో..

పాల్వంచరూరల్: బస్వతారకకాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ పసుపులేటి శంకర్ పాల్గొని విశ్వేశ్వరయ్య చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సృజనాత్మకతతో సాంకేతికతను క్రోడీకరించుకుని జాతి అభివృద్ధికి పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చుంచుపల్లిలో..

చుంచుపల్లి: మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా సోమవారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు పలు పాఠశాలల్లో ఇంజనీర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ప్రపంచ ఆర్థికాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకమని పలువురు వ్యాఖ్యానించారు.

ఇల్లెందులో..

ఇల్లెందు: వైసీఓఏ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా జీఎం వీసం కృష్ణయ్య, సింగరేణి అధికారులు జాకీర్ హుస్సేన్, గిరిధర్‌రావు, కృష్ణమోహన్, తుకారం, రవికుమార్, మధుబాబు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దు..



జూలూరుపాడు: సమావేశంలో మాట్లాడుతున్న ఎఫ్‌డీఓ కోటేశ్వరరావు

జూలూరుపాడు: అటవీ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దని కొత్తగూడెం ఎఫ్‌డీఓ యు.కోటేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎఫ్ఆర్ఓ కార్యాలయంలో అటవీ సిబ్బందితో ఎఫ్‌డీఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అటవీ బీట్లపై ఆరా తీశారు. అటవీ అభివృద్ధి, సంరక్షణే ధ్యేయంగా పని చేయాలని అటవీ సిబ్బందిని ఆదేశించారు. అడవులను నరికి పోడు చేయకుండా చూడాలని, అడవి ఆక్రమణకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ నాసూర్‌బీ, ఎఫ్ఎస్ఓలు మల్లయ్య, హనుమంతు, ఎఫ్‌బీఓలు రేఖ, విజయలక్ష్మి, శ్రీలత, బి నరసింహారావు, కిషన్, ఎస్కే రహీం, వెంకటేశ్వర్లు, శరణ్ తదితరులు పాల్గొన్నారు.

గస్తీ పెంచాలి

ఇల్లెందురూరల్: అడవుల పునరుద్ధరణతోపాటు ఉన్న వనాలను సంరక్షించడం కోసం రాత్రి గస్తీ ముమ్మరం చేయాలని ఎఫ్‌డీఓ కరుణాకరాచారి ఆదేశించారు. మండలంలోని అటవీశాఖ డివిజన్ కార్యాలయంలో సోమవారం డివిజన్‌స్థాయిలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బందికి తమకు కేటాయించిన బీట్‌ల పరిధిలో నిరంతరం నిఘా పెట్టి పోడు నరికివేతను నిలువరించాలని సూచించారు. సమావేశంలో ఎఫ్ఆర్‌వోలు చలపతిరావు, నర్సింహారావు, డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులపై నిర్లక్ష్యం



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పాల్వంచరూరల్: దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని అమలు చేయకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని వీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు సర్వేశ్, సునీత విమర్శించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ధారా ప్రసాద్‌కు అందజేశారు.

ప్రజా సంక్షేమానికి అహర్నిశలు శ్రమ



చుంచుపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

చుంచుపల్లి: ప్రజలకు విద్య, వైద్యం, రహదారులు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతి పల్లెను ప్రగతివైపు పరుగులు పెట్టిస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం, కోరుకొండ, లోతువాగు, ప్రశాంతినగర్, శేషగిరినగర్, తెలగారమవరం పంచాయతీల పరిధిలోని పలు గ్రామాల్లో రూ.4.29 కోట్ల ఎస్‌సీసీ, ఎన్ఆర్ఈజీఎస్ పథకాల్లో మంజూరైన నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రెయినేజీలు, ప్రభుత్వ భవనాలు, కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పూర్తయిన పనులను సోమవారం అయన ప్రారంభించి, అనంతరం మాట్లాడారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా వారి సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని, అభివృద్ధి నిధులు రాబట్టేందుకు ఏ అవకాశం వచ్చినా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌కే సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, నాగ సీతారాములు, తూము చౌదరి, వీరబాబు, హన్మంతరావు, కూచిపూడి జగన్, పూనెం శ్రీనివాస్, అంకుబాబు, శిరీష, శ్రీనివాసరావు, రామకృష్ణ, రఘురామయ్య, వెంకటస్వామి, అమ్మ సాంబయ్య, శివలాల్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

పాల్వంచ: అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం పట్టణంలోని సీతారంపట్నంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కూనంనేని ఆవిష్కరించారు. ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, దేవదానం, దొప్పలపూడి సురేశ్‌బాబు, శనగ వెంకటేశ్వరరావు, కాల్వ భాస్కర్, ప్రకాష్, వల్లమల్ల సత్యం, సృజిత్, దైదా, దుర్గా ప్రసాద్, ధర్మరాజు, కాల్వ రామారావు పాల్గొన్నారు.

కేసులు ఎత్తివేయాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న జర్నలిస్టులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతపై ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో రైతుల అభిప్రాయాలు సేకరిస్తున్న టీన్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో వెన్న సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజుపై కొణిజర్ల పోలీసులు కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ టీజేఎఫ్ అనుబంధ టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ అనంతరామకృష్ణ, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్‌రాజ్‌కు వినతిపత్రాలు అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు కర్లోజి శ్రీనివాసరావు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు చంద్ర నరసింహారావు, గుర్రం రాజేశ్ మాట్లాడుతూ.. కేసులను తక్షణమే ఎత్తివేయాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, బీఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేంద్రరావు, సీపీఎం జిల్లా నాయకుడు అన్నవరపు సత్యనారాయణ, జునుమాల రమేశ్, డి.వెంకటేశ్వర్లు, వట్టికొండ రవి, దాసరి నాగేశ్వరరావు, సమ్మయ్య గౌడ్ సంఘీభావం తెలిపారు. కృష్ణ గోవింద్, ప్రభాకర్‌రెడ్డి, రవి, రామకృష్ణ, అశోక్, రవీంద్ర, కోటేష్, ప్రవీణ్, ఈశ్వర్, రాము, రాజ్ కుమార్, రాందాస్, దుర్గ, సురేష్, శ్రీనివాస్, చంద్రశేఖర్, నరేష్, నవీన్, వీరూ నాయక్, క్రాంతి, శ్యామ్, సతీష్, రాధాకృష్ణ, సంజీవ్‌కుమార్, రామకృష్ణ, శ్రీనివాసరావు, రమేష్ పాల్గొన్నారు.

రేపటి నుంచి సేవా కార్యక్రమాలు

టేకులపల్లి: ఈ నెల 17న ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు, తెలంగాణ విమోచన దినం, అక్టోబర్ 2న గాంధీ జయంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయస్థాయి నుంచి బూత్‌స్థాయి వరకు ప్రత్యేక సామాజిక, సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో తేజావత్ శంభునాయక్, డి.బాలాజీ, డి.ద్రావ్‌సింగ్, వి.పూన్యా, గంగా, రవిరాథోడ్, చిక్కా వెంకటేశ్వర్లు, ఇస్లావత్ రాములు, సురేశ్, నాగేంద్ర, సత్యం, ప్రసాద్, రాందాస్, నవీన్, అప్పారావు, బాల పాల్గొన్నారు.

జూలూరుపాడులో..

జూలూరుపాడు: తెలంగాణ విమోచన దినోత్సవం, దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు బీజేపీ కార్యకర్తలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం జూలూరుపాడులో జరిగిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో చిలుకూరి రమేష్, భూక్యా రమేష్, సుబ్బారావు, సాయి, మాదినేని సతీష్, నున్నా రమేష్, సిరిపురపు ప్రసాద్, తెల్లం నరసింహారావు, నిమ్మటూరి రామారావు, గుగులోత్ రాంబాబు, బాలకిషన్, సిరిపురపు గోపాల్‌రావు, పూరేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం



డీబీసీడీఓ విజయలక్ష్మిని సన్మానిస్తున్న దృశ్యం

సూపర్‌బజార్(కొత్తగూడెం): జిల్లా డీఎస్‌సీడీఓగా శ్రీలత, డీబీసీడీఓగా విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో వెంకటరమణ, దినేశ్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం..

దసరా ఇన్సెంటివ్ ఇవ్వండి..

పాల్వంచ: విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్‌లకు జూలై నుంచి రావాల్సిన 15 రోజుల కరువు భత్యం (డీఏ)ను టీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కం యాజమాన్యాలు విడుదల చేయాలని హెచ్ 142 యూనియన్ అధ్యక్షుడు కెవి.రామారావు అన్నారు. సోమవారం స్థానిక కేటీపీఎస్ ఏ–కాలనీలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. విద్యుత్ సంస్థల్లో గతంలో దసరా పండగకు డీఏ విడుదల చేయడం ఆనవాయితీగా ఉందని అన్నారు. ఎస్.శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, ఉపేందర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పాల్వంచ: మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. బొల్లేరుగూడెం ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జి.రత్నకుమారి, పి.కమలాకర్, వి.లక్ష్మి, బి.మాధవి, కె.కృష్ణమూర్తి, పి.అరుణ, బి.నాగమహాలక్ష్మి, ఎస్.రామారావు, వి.ఉమారాణి, ఎం.సందీప్, బి.అనురాధ, కె.సుధాకర్, శ్రీనివాసరావు, ప్రవీణ్‌కుమార్, లీలామాధురి, శ్రీనివాసరెడ్డి, వాత్సల్య, పద్మజ, ఎస్.రాము, షాజియా తబుస్సుమ్, రామ్‌ప్రసాద్‌ను సన్మానించారు.

సుజాతనగర్‌లో..

సుజాతనగర్: నిమ్మలగూడెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మద్దెల శివకుమార్‌ను ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసినట్లు ఎంఈఓ లీల అన్నారు. సుజాతనగర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం జరిగిన టీఎల్ఎం మేళాలో మద్దెల శివకుమార్‌ను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో అభినందించి మెమెంటో అందజేశారు.

యూరియా కోసం నిరీక్షణ

పాల్వంచరూరల్: మండలంలోని జగన్నాథపురంలోని రైతువేదిక వద్ద సోమవారం వేకువ జాము నుంచే రైతులు యూరియా కోసం నిరీక్షించారు. అయినా అధికారులు యూరియా ఇవ్వలేదని రైతులు తెలిపారు. ఏఓ శంకర్ వచ్చి ఈ ప్రాంత రైతుల కోసం యూరియా లోడు రాలేదని, వచ్చిన తర్వాత పంపిణీ చేస్తామని చెప్పారు. దీంతో రైతులు నిరాశతో వెనుతిరిగి వెళ్లారు. సమాచారం తెలియని ఇతర ప్రాంతాల రైతులు, మహిళలు వేదిక వద్ద కుర్చున్నారు.

ముందుచూపు లేకే యూరియా కొరత

పాల్వంచ: కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుచూపు లేక యూరియా కొరత ఏర్పడిందని కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేశ్‌పటేల్ అన్నారు. సోమవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో యూరియా బస్తాల కోసం వచ్చిన రైతులకు ఆయన భోజన సదుపాయం కల్పించారు. సంగ్లోతు రంజిత్, మారుమూళ్ళ కిరణ్, హర్షవర్ధన్, ప్రసాద్, శోభన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మించాలి

జూలూరుపాడు: గుండెపుడి గ్రామ పంచాయతీ వీరభద్రాపురం గ్రామంలో డ్రెయినేజీ నిర్మించాలని కోరుతూ సోమవారం ఎంపీడీఓ తాళ్లూరి రవికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గతంలో స్థానిక చర్చి నుంచి కల్వర్టు వరకు డ్రెయినేజీ ఉండేదని, దీనిని పూడ్చివేయడంతో వర్షం పడితే నీరంతా ఇళ్లల్లోకి చేరుతోందని తెలిపారు. పి.నరసింహారావు, నరేశ్, సుజాత, వసంత, రమాదేవి, కోటమ్మ, సరోజని, సాయికుమార్, రంజిత్ కుమార్, సురేశ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సమస్యలు సత్వరం పరిష్కరించాలి

పాల్వంచరూరల్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన గ్రామపాలన అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలని తహసీల్దార్ ప్రసాద్ సూచించారు. మండలంలో 16 రెవెన్యూ క్లస్టర్లలో 13 మంది నూతనంగా బాధ్యతలు చేపట్టారు. వారితో సమావేశం నిర్వహించిన తహసీల్దార్ మాట్లాడుతూ.. జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు.

విధుల్లో చేరిన జీపీవోలు

జూలూరుపాడు: ఆరు క్లస్టర్లకు సంబంధించిన జీపీఓలు విధుల్లో చేరినట్లు తహసీల్దార్ టి.శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. స్థానిక తహసీల్దార్ కార్యాలయం పరిధిలో 8 క్లస్టర్లు ఉండగా, 6 క్లస్టర్లకు జీపీవోలు నియమితులయ్యారన్నారు. జూలూరుపాడు మండలంలో 8 రెవెన్యూ గ్రామాలను 8 క్లస్టర్లుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.

స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ

ఇల్లెందు: వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్, గేమ్స్ అసోసియేషన్ ఇల్లెందు ఏరియా ఆధ్వర్యంలో ఈ ఏడాదికి కేటాయించిన స్పోర్ట్స్ మెటీరియల్‌ను జీఎం వీసం కృష్ణయ్య పంపిణీ చేశారు. జాకీర్ హుస్సేన్, గిరిధర్‌రావు, అజ్మీర తుకారం, మధుబాబు పాల్గొన్నారు.

కొత్తగూడెంలో..

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియాలో 2025 – 26 సంవత్సరానికి గాను స్పోర్ట్స్ మెటీరియల్‌ను ఏరియా జీఎం శాలేంరాజు ఆయన కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. వి.మల్లికార్జునరావు, సీహెచ్ రామకృష్ణ, ఎం.వెంకటేశ్వర్లు, జీవీ మోహన్‌రావు, జి.హరీశ్, భూక్యా భీముడు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

జూలూరుపాడు: జూలూరుపాడు గ్రామ పంచాయతీ కార్మికుడు కంచపోగు వెంకటేశ్వర్లు(వెంకన్న) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఎంపీడీఓ తాళ్లూరి రవి, ఎంపీఓ తులసిరామ్ పరామర్శించి రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. పంచాయతీ సెక్రటరీ ఖాదర్ మియా పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

టేకులపల్లి: ఈ నెల 25, 26 తేదీల్లో సూర్యాపేట జిల్లా కోదాడలో జరిగే ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ పిలుపునిచ్చారు.

20 శాతం బోనస్ చెల్లించాలి

టేకులపల్లి: సింగరేణిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న 30 వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు లాభాల్లో 20 శాతం వాటా ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకుడు దుబాకుల ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం ఐఎఫ్‌టీయూ ఏరియా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీసీ ఎల్ఎస్ఎన్‌టీబీలో పనిచేస్తున్న ఓబీ కార్మికుల 14 నెలల పీఎఫ్ డబ్బులను కార్మికుల ఖాతాల్లో తక్షణమే జమ చేయాలని కోరారు.

రోడ్డుపై గుంతకు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

టేకులపల్లి: మండల కేంద్రంలోని టేకులపల్లి – కేటీసీ ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంతను సోమవారం పూడ్చివేశారు. ఈ నెల 12న 'అదమరిస్తే అంతే సంగతులు' శీర్షికన 'సాక్షి'లో కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించారు. సోమవారం పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి ఆధ్వర్యంలో జీపీ వర్కర్లు గుంతను పూడ్చించారు. పోస్టాఫీస్ సెంటర్‌లోనూ మరమ్మతు చేయించారు.